RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 147 | సోమవారం, 16 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

# ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలు కలిసికట్టుగా పోరాడాలి

- మోడీ ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం
- ప్రొఫెసర్ హరగోపాల్





కడప, తెలంగాణ సేన న్యూస్: దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకు వాటిల్లుతుందని, వాటిని ప్రజలంతా ఏకమై రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పౌర హక్కుల ఉద్యమ నాయకులు,సామాజిక విశ్లేషకులు, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం కడపలోని హరిత హోటల్ నందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రప్ప నాయుడు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సెమినార్ ప్రొఫెసర్ సాయిబాబా స్మృతి సభలో "చట్టం అందరికీ సమానమేనా? " అనే అంశం పైన హరగోపాల్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల నుంచి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం సామాజిక న్యాయం ఆవిర్భవించాయని, అవన్నీ మన రాజ్యాంగంలో ఉన్నాయని, కానీ వాటికి ముప్పు ఏర్పడినప్పుడు ప్రజలు ప్రతిఘటించేదానికి అవకాశం లేకుండా పాలకులు అణచివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.అందుకనే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలు మంచిగా ఉన్నాయి గాని! వాటిని అమలు చేసేవారు మంచిగా చేస్తే మంచిగా అమలవుతాయి! వ్యతిరేకంగా చేస్తే చట్టాలు చెడుగానే అమలైతాయని ఆయన ఏనాడో చెప్పారని గుర్తు చేశారు. ఈరోజు పాలకులు, వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేస్తూ, చట్టాలకు అతీతంగా పనిచేస్తూ ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ప్రజలు పాలకుల మాటలను నమ్మి చట్ట బద్ధంగా పాలన చేయాలనిఅధికారం ఇస్తే పెట్టు బడిదారులకు,కొమ్ము కాసూ ప్రజల ఆశలను వమ్ముచేసూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రశ్నించే వారి పైన ఉక్కు పాదం మోపుతున్నారని, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులే కార్పొరేట్ వర్గానికి అండగా ఉంటూ వారికి సమస్తమును దోచిపెట్టడానికి చట్టాలను ఉపయోగిస్తున్నారని, ప్రశ్నించే వారిని అదే చట్టాలతో కటకటాల పాలు చేస్తామని బహిరంగంగా చెబుతున్న దశ ఈరోజు దేశంలో ఉందని ఇది పాసిజానికి నిదర్శనమని అన్నారు. జైలు ఉన్నవి నేరస్తుల్ని సంస్కరించడానికి కానీ! వారిని వేధించటానికి కాదని, ఏ నేరం చేయని ప్రొఫెసర్ సాయిబాబాను నేరం నిరూపితం కాకుండానే అనేక రకాలుగా మానసికంగా హింసించారని ,అంతే గాక జైల్లో నే దాదాపు 10 ఏండ్లు అక్రమంగా నిర్బంధించి,ఆయన శరీరాన్ని శిథిలం చేసి వ్యవస్థీకృత హత్య చేశారని ఆరోపించారు, ఆఖరకు సుప్రీంకోర్టు సాయిబాబా బైలును నిరాకరించడం కోసం సెలవు రోజునే అత్యవసర సమావేశం ఏర్పరచుకొని నిర్ణయించారని, అదే అర్ణబ్ గోస్వామికి బెయిల్ ఇవ్వడం కోసం సుప్రీంకోర్టు సెలవు దినాన్ని కూడా ఉపయోగించుకొని అర్ధరాత్రి సమావేశమై బెయిల్ మంజూరు చేశారని ఆరోపించారు. ఇటువంటి వ్యవస్థలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఉన్నారని, కలిసికట్టుగా పోరాడుతూ ఇటువంటి వ్యవస్థలను మార్చాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.సిపిఎం పార్టీ రాంభూపాల్ మాట్లాడుతూ. రాజ్యాంగంలో చట్టం అందరికీ సమానమేనని ఆర్టికల్ 14 చెబుతుంది, అలాగే పేదలకు ఒకరకంగా, సంపన్నులకు మరోరకంగా చట్టం వర్తించే విధంగా మోడీ ప్రభుత్వం మార్చిందని, ముఖ్యంగా కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా చట్టాలు చేయటమే కాక మతతత్వాన్ని కూడా జోడించి చట్టాలను అమలు చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాక విద్యుత్ ఒప్పందంలో అదాని అవినీతి గురించి మాట్లాడకుండా ఆయన తరపున పాలకులే అనుకూలంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. నేడు దేశంలో రాజ్యాంగ హేతర విధానం నడుస్తుందని, పిచ్చికి ఒక హద్దు ఉంటుందని మోడీ అణిచివేతకు హద్దే లేదని ఆరోపించారు దేశంలో కార్మిక చట్టాల సవరణ, రైతుల హక్కులపై అణచివేత, కార్పొరేట్ అనుకూల వర్గాల కోసం చేయూత, ఒక జాతిని నిర్మూలించే మతతత్వం ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వం కనుసలలో పనిచేస్తుందని, దీనిని ప్రజలు ఐక్యంగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ గాలి చంద్ర మాట్లాడుతూ, మోడీ వస్తే పనుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలో కాపాడబడతాయని, విదేశాల్లో ఉన్న అవినీతి డబ్బును వెలికి తీస్తారని ఉద్యోగాలు వస్తాయని ప్రజలంతా ధనవంతులు అవుతారని ఎంతో ఆశగా పేద ప్రజలు భావించారని, కానీ నేడు అవన్నీ నిజాలు కావని, ఆయన ప్రభుత్వం తేటతెల్లం చేసిందని ఆయన విమర్శించారు. చెప్పిన వాగ్దానాలను అమలు చేయకుండా శ్రామికులు మహిళలు దళితులు మైనారిటీలు పోరాటం చేస్తూ ఉంటే వారిపైన మోడీ ప్రభుత్వం దాడి చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను సమాధి చేస్తున్నారని, ప్రశ్నించే వారిని హక్కుల కోసం నిలబడే వారిని జైలలో వేస్తున్నారని అన్నారు. దేశ సంపదను కొల్లగొట్టిన నీరవ్ మోడీ లాంటి వాళ్లను మోడీ ప్రభుత్వం రక్షిస్తుందని, దీనిని మార్చడమే మన కర్తవ్యం అని ఆయన పిలుపునిచ్చారు.అర్ సి పి రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, డేరా బాబా లాంటి కరుడు కట్టిన నేరస్తులకు బెయిల్ వెంటనే వస్తుందని, నిరపరాధి అయిన ప్రొఫెసర్ సాయిబాబా కు వారి తల్లి మరణిస్తే కడసారి చూసేందుకు పెరోల్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యవస్థ లో మనం ఉన్నామని అన్నారు. 90% వికలాంగుడై చక్రాల కుర్చీకే పరిమితమైన సాయిబాబాకు అన్యాయంగా శిక్ష వేసి మానసికంగా వేధించి హింసించి చంపింది ఈ ప్రభుత్వమేనని, ఇది ఓ రకంగా ప్రభుత్వ హత్యే నని ఆయన ఆరోపించారు.అధ్యక్షులు గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ, చట్టం అందరికీ సమానమైన, అదే చట్టం పేదలకు ఒక పద్ధతిలో ధనికులకు మరో పద్ధతిగా న్యాయస్థానాల పని చేస్తున్నాయని ఆయన విమర్శించారు. దీనిపైన ప్రజలలో విస్తృతమైన చర్చ జరగాలని ఆయన కోరారు, కార్యక్రమంలో గనుల శాఖ విశ్రాంతి అధికారి గోపాల్, డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రైతు స్వరాజ్య వేదిక శివారెడ్డి, సిఐటియు కనుమూరు శ్రీనివాస్ రెడ్డి, ఏఐటియుసి నాగ సుబ్బారెడ్డి, ల ట్రాన్స్కో ఇంజనీర్ గుర్రప్ప, ఎల్ఐసి యూనియన్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు బాబు భాయ్, జన విజ్ఞాన వేదిక శివరాం, బుద్దిస్ట్ సోషల్ కల్చరల్ సొసైటీ నాయకులు మల్లెల భాస్కర్ యుటిఎఫ్ లక్ష్మి రాజా, కుమారస్వామి రెడ్డి, మున్సిపల్ నాయకులు సుంకరి రవి, ఆర్ సి పి నాయకులు మడగలం ప్రసాద్, విరసం వరలక్ష్మి, సునీత, అరుణ, న్యాయవాదులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో జిల్లా నలుమూల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యేలకు ట్రైనింగ్..



హైదరాబాద్: సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా గోస పెడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఇవాళ(సోమవారం) ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. ముందుగా ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. తర్వాత సభలో ప్రభుత్వం రెండు కీలక బిల్లులు ప్రవేశపెట్టనుంది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెడతారు. అనంతరం ఇటీవల మృతిచెందిన మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి జ్యోతి, ఊకే అబ్బయ్య, రామచంద్రారెడ్డికి శాసన సభ సంతాపం తెలుపనుంది. అనంతరం సభలో టూరిజం పాలసీపై లఘు చర్చ జరగనుంది. ప్రశ్నత్తోరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ... గవర్నర్‌ను వెళ్లి కలవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. 19గ్రామ పంచాయతీలకు అవార్డు తెచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని చెప్పారు. హరీశ్‌రావు ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డు తగులుతున్నారు. మ్మెల్యేలకు ఇచ్చిన శిక్షణ ఇదేనా అధ్యక్ష అంటూ హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణకు వెళ్తే చికెన్ గున్యా వస్తుందని అమెరికా ఆ దేశ పౌరులను హెచ్చరించిందని.. ఆ పరిస్థితికి పల్లెలను సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని విమర్శించారు. పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని చెప్పారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు పెన్షన్స్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని గుర్తుచేశారు. పెన్షన్స్ ఏమో గాని అసలు వేతనాలే ఇవ్వడం లేదని హరీశ్‌రావు అన్నారు.

## అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు.

హైదరాబాద్: డ్రగ్స్‌ను నియంత్రించేందుకు పోలీసులు, ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో రకంగా డ్రగ్స్ సరఫరా మాత్రం కొనసాగుతూనే ఉంది. డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవన్న పోలీసుల హెచ్చరికలను కూడా డ్రగ్ ఫెడ్లర్‌లు పట్టించుకోని పరిస్థితి. షరా మామూలే అన్న చందంగా డ్రగ్స్ సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తూ ఉన్నారు. పోలీసులకు చిక్కడం.. ఆపై బయటకు వచ్చిన తర్వాత కొద్ది కాలం గ్యాప్ ఇచ్చి మళ్లీ డ్రగ్స్ సరఫరా చేయడం అనేది వారికి పరిపాటిగా మారింది. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే అత్యాశతో చాలామంది డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. చాలాసార్లు యువకులు, స్టూడెంట్స్ కూడా డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన సందర్భాలు ఎన్నో. విలాసవంతమైన జీవితం గడపాలని, అతి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో యువత ఈ దారిని ఎంచుకున్నట్లు సమాచారం. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయితే తాజాగా ఎల్బీనగర్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల మాదకద్రవ్యాలను రాచకొండ పోలీసులు ఇవాళ(సోమవారం) పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ నగరానికి మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న అంతరాష్ట్ర రాకెట్‌ను మీర్‌పేట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ జోన్ %ూు% పోలీసులు ఛేదించారు. నిందితుల నుంచి కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. ఈరోజు ఉదయం 11:30 గంటలకు ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించనున్నారు. ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠాను ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేశారు. గసగసాల , వంటి మాదక



ద్రవ్యాలను మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కి తరలిస్తుండగా పట్టుకున్నామని పోలీసులు తెలిపారు.

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్, డిసెంబర్ 16: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన తర్వాత సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశం సభలో చర్చకు వచ్చింది. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. అయితే మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటీసీలకు పెండింగ్ బిల్లులు చెలించడంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రానందుకు నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ( వాకౌట్ చేశారు. సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా గోస పెడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గవర్నర్‌ను వెళ్లి కలవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 19 గ్రామ పంచాయితీలకు అవార్డు తెచ్చిన ఘనత కేసీఆర్ ది అని తెలిపారు. అయితే హరీష్ రావు ప్రసంగానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డు తగిలే ప్రయత్నం చేశారు. దీంతో మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకు ఇచ్చిన శిక్షణ ఇదేనా అధ్యక్ష అంటూ హరిష్ రావు సెటైర్ విసిరారు. ఆ తరువాత మాజీ మంత్రి తిరిగి మాట్లాడుతూ.. తెలంగాణకు వెళ్తే చికెన్ గున్యా వస్తుందని అమెరికా ఆ దేశ పౌరులను హెచ్చరించిందని.. ఆ పరిస్థితికి పల్లెలను తెచ్చారని మండిపడ్డారు. పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని.. ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు పెన్షన్స్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని తెలిపారు. పెన్షన్స్ ఏమో గాని అసలు వేతనాలే ఇవ్వడం లేదని హరీష్‌రావు విమర్శించారు.

